
కాచిగూడ డివిజన్‌లో వినాయక పూజలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డా. గౌతంరావు, కార్పొరేటర్ ఉమాదేవి తదితరులు


పటేల్‌నగర్‌లో వినాయకుడికి పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు


అశోక్‌నగర్ స్ట్రీట్‌నెంబర్ 4లో గణేశ్‌మండపంలో పూజలు నిర్వహించిన బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్, వినయ్, సాయిచంద్ తదితరులు


నవశక్తి వ్యాయామశాల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, నగర కాంగ్రెస్ యూత్ జీఎస్ సర్వేసాయితేజ్


గణేష్‌నగర్‌లో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయక పూజ పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు

గణనాథునికి ఘనంగా పూజలు


రాంనగర్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ కె.రవిచారి తదితరులు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని మండపాల్లో కొలువైన గణేష్ విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. ఆదివారం కూడా లంబోదరుడి నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వక్రతుండుడికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్, ఎంపీ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. కవాడిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, బర్కత్‌పుర, రాంనగర్, నల్లకుంట, అంబర్‌పేట ప్రాంతాల్లో వినాయక విగ్రహాలకు భక్తులు, మండప నిర్వాహకులు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వాడవాడలా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. నల్లకుంటలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

- ముషీరాబాద్/అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి)


జైస్వాల్‌గార్డెన్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేష్ మండపం వద్ద అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ


గాంధీనగర్ డివిజన్ సిద్ధంశెట్టి అపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ యువనేత జైసింహ, సీనియర్‌నేత ముఠా జైసింహ, అపార్ట్‌మెంట్‌వాసులు


బాపూజీనగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ముషీరాబాద్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు టి.సోమన్


నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ యువ నాయకుడు జైసింహ


గోల్నాక డివిజన్ వడ్డెరబస్తీలోని గణేష్ మండపం వద్ద అనదానం


జవహర్‌నగర్‌లో మహాత్మాయూత్ అసోసియేషన్ మండపంవద్ద అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాసరావు


అరుంధతినగర్ బస్తీలో జై గణేష్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


అంబర్‌పేట పటేల్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నేత ఓ వెంకటేష్ చౌదరి


భరత్‌నగర్‌లో గణనాథునికి పూజలుచేసిన బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ నాయకులు


ముషీరాబాద్ సాయిరెడ్డి పటేల్‌వీధిలో గోమాత, గణపతి పూజలు చేసిన కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, భార్గవచారి, సందీప్, శ్రీధర్‌చారి, కంచి ముదిరాజ్


ముషీరాబాద్‌లో శక్తియూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన భారీ గణనాథునికి పూజలుచేసిన కాంగ్రెస్ ఫిషర్‌మెన్‌కమిటీ జాతీయ కార్యదర్శి బిజ్జి శత్రు, జనిగె శ్రీనివాస్ యాదవ్


బాకారంలోని మల్లన్నస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లవెల్లి అంజిరెడ్డి, ఊర్మిళ


అడిక్‌మెట్‌లో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్


దాయార మార్కెట్‌లో గణనాథునికి సామూహిక మహాహారతులు ఇచ్చిన భక్తులు


రాంనగర్‌లోని శ్రీనివాస నిలయంలో బోల్లం ప్రీతమ్ పటేల్ ఏర్పాటు చేసిన గణనాథుడు


ప్రత్యేకపూజలో ఆర్టీసీక్రాస్‌రోడ్ లక్ష్మీగణపతి స్వామి


ఇందిరానగర్ భారీ గణపతి మండపం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి జికిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి, ఆల్టె బల్లె ఫౌండేషన్ చైర్మన్ బండారు విజయలక్ష్మి, నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి


బండమైసమ్మనగర్‌లో భజరంగదళ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, నిర్వాహకులు


కాచిగూడ డివిజన్ కుద్బిగూడలో శ్రీకృష్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్, శ్రీరాముడి, శ్రీకృష్ణుడి రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడు


నల్లకుంట డివిజన్ గోల్నాకలో గణనాథుడికి పూజలు చేసిన కార్పొరేటర్ యాకర అమృత తదితరులు

- నల్లకుంట, ఆంధ్రజ్యోతి


ఇంద్రప్రస్థ కాలనీలో జరిగిన గణనాథుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మహిళలు


అంబర్‌పేట ఎస్టీపీ రోడ్డులో వినాయకుల నిమజ్జన కొలనును పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, డీఎంసీ మారుతిదివాకర్ తదితరులు

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : బీజేపీ

ముషీరాబాద్, ఆగస్టు 31, (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ, ఆయన తల్లిపై అనుచిత వాఖ్యలు చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేతలకు దేశ ప్రజలు బుద్ధి చెప్పాలని బీజేపీ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. ఆదివారం బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్‌రాం ఆధ్వర్యంలో ప్రాగా టూల్స్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా హాజరైన భరత్‌గౌడ్ మాట్లాడుతూ... రాహుల్‌గాంధీకి రాజకీయాలు తప్ప, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలియవని, అందువల్లే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దేశ ప్రజలే ఆయనకు గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, కార్పొరేటర్లు రవిచారి, సుప్రియా నవీన్‌గౌడ్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు రాజశేఖర్, కంచి ముదిరాజ్, పార్టీ నాయకులు గడ్డం నవీన్, కృష్ణ, నందగిరి నర్సింహా, చంద్రమోహన్, బబ్లూ, సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి


క్రీడాకారులకు మెమొంటోలు, బెల్టులు అందజేసిన తైక్వాండో హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ

ముషీరాబాద్, ఆగస్టు 31, (ఆంధ్రజ్యోతి): క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని తైక్వాండో హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ అన్నారు. ఆదివారం తైక్వాండో సాయిరక్ష అకాడమీ ఆధ్వర్యంలో ముషీరాబాద్ పద్మారావు నగర్‌లో జరిగిన తైక్వాండో బెల్టు టెస్టింగ్ పోటీలో ఉత్తీర్ణులైన క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానోత్సవం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణ మాట్లాడుతూ... విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్లు సైతం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో సాయిరక్ష అకాడమీ అధ్యక్షుడు ఎన్.స్వామి, తైక్వాండో కోచ్‌లు వెంకటేషం, పర్వత్‌కుమార్, సంజయ్, లక్ష్మీనారాయణ, రాకేష్‌కుమార్, జయేంద్ర, వైష్ణవి పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

బర్కత్‌పుర, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కేన్సర్‌తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మైలార్ దేవులపల్లికి చెందిన దినేష్ వర్మ కుమారుడు జగన్నాథ్‌వర్మ(51) ఏడాదికాలంగా కేన్సర్‌తో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెందిన ఆయన ఫలక్‌నుమా-శివరాంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య ఆదివారం రైలకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'జలమండలిలో సింగిల్ ఏజెన్సీ ద్వారా జీతాలు చెల్లించాలి'

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జలమండలిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, మీటర్ రీడర్లకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించి, సింగిల్ ఏజెన్సీ ద్వారా రూ.19,500 జీతాలు చెల్లించాలని జలమండలి ఔట్‌సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యూనియన్ నాయకులు బాలకృష్ణారెడ్డి, రమేష్ ఆధ్వర్యంలో జరిగిన జలమండలి మీటర్ రీడర్ల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జలమండలిలో సుమారు 700 మంది మీటర్ రీడర్లు పనిచేస్తున్నారని, వీరందరికీ జీవో 60 కేటగిరి 2 ప్రకారం రూ.19,500 వేతనం ఇవ్వాల్సి ఉండగా 15,500 ఇవ్వడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధానకార్యదర్శి కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీఎస్ఎస్ఎం కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా పద్మ

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం(బీసీఎస్ఎస్ఎం) కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా గంగాపురం పద్మ నియమితులయ్యారు. ఆదివారం బీసీ భవన్‌లో జరిగిన మహిళా విభాగం సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు అనురాధగౌడ్, భాగ్యలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తంగిరాల చక్రవర్తి సేవలు ఆదర్శనీయం

చిక్కడపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): తంగిరాల చక్రవర్తి విశిష్టసాహిత్యసేవలు ఆదర్శనీయమని పలువురు సాహితీవేత్తలు పేర్కొన్నారు. ప్రముఖ సాహితీవేత్త, జర్నలిస్ట్ తంగిరాల చక్రవర్తి సంస్మరణ సమావేశం ఆదివారం మధ్యాహ్నం అశోక్‌నగర్ వెల్ఫేర్ సెంటర్‌లో విశ్వసాహితి, అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ప్రొ.టి.గౌరీశంకర్, ప్రొ.జయరాములు, కూర చిదంబరం, జయసూర్య, ఆచార్య కడారి సత్యమూర్తి మాట్లాడుతూ సాహిత్యకార్యక్రమాల నిర్వహణకు తాను ఉన్నానంటూ ముందుకు వచ్చే సాహితీకార్యకర్త తంగిరాల చక్రవర్తి అని అన్నారు.

ఖైదీల్లో పరివర్తనకే డీ-అడిక్షన్ కేంద్రాలు : డీజీ

సైదాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జైలుకు వచ్చిన ఖైదీలలో పరివర్తన తీసుకురావడమే లక్ష్యంగా డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న డీ-అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి ఆదివారం చంచల్‌గూడ జైళ్లశాఖ సీకాకార్యాలయం హాల్‌లో నియామక పత్రాలను అందజేశారు. ఖైదీలను బాహ్యప్రపంచంలోకి వేళ్లే సమయానికి సత్ప్రవర్తన గల వారీగా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో జైళ్లశాఖ ఐజీ మురళీబాబు, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్‌గౌడ్, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్‌లోని జువనైల్‌హోం డీ అడిక్షన్ సెంటర్, ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్, ఆశా హాస్పిటల్, ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయం, బస్తీలను సందర్శించారు.

ప్రజాసేవతోనే ఉద్యోగులకు గుర్తింపు

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలే ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపును తీసుకొస్తాయని, అవి తమ జీవితాంతం గుర్తుంటాయని టీజీఎస్‌పీడీసీఎల్ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈ సి.వెంకన్న పేర్కొన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 1104 సిటీ డివిజన్ ఆధ్వర్యంలో విద్యానగర్ సెక్షన్ సిటీ2లో పనిచేస్తున్న ట్రాన్స్‌కో ఫోర్‌మెన్ వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు దంపతులను అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆజామాబాద్ డీఈ కమల్‌కుమార్, ఏడీఈ శ్రీనివాస్, 1104 డివిజన్ యూనియన్, రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

వడ్డెరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వడ్డెరుల సంక్షేమానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరులను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఛారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు పిట్ల మల్లేష్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం వార్షిక సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపనుల్లో వడ్డెర కాంట్రాక్టర్లకు 25 శాతం కేటాయించాలని తదితర డిమాండ్లను నేరవేర్చాలని కోరారు.

'బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం'

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదం లభించడం చారిత్రాత్మక నిర్ణయమని, ఇది బలహీనవర్గాల అభివృద్ధికి పునాది వేస్తుందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి చెప్పారు. కాచిగూడలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఓబీసీల అభినందన సభలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్, పురపాలక చట్టాల్లోని 50శాతం పరిమితిని తొలగించడం, దాని ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

- పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం కేపీహెచ్‌బీ రావూస్ ఈఎన్‌టీ హాస్పిటల్ ఆడిటోరియంలో ప్రీ మీట్ నిర్వహించారు. ఒంగోలు పీవీఆర్ స్కూల్‌లో చదివిన వారు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిల్లో ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం 1925-2025లో పదో తరగతి పూర్తి చేసుకున్న సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు సమావేశమై శతాబ్ది ఉత్సవాల పోస్టరును ఆవిష్కరించారు. ఉత్సవాల నిర్వహణ కమిటీలను ప్రకటించారు. ప్రీ మీట్ కన్వీనర్‌గా వీరప్రతాప్, కోకన్వీనర్‌గా బేతంశెట్టి హరిబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీ నండూరి సాంబశివరావు, రిటైర్డ్ డీఐజీ తోట వెంకటరావు, సినీ రచయిత మరుధూరిరాజా, డా.రావు, జర్నలిస్ట్ శివాజీ, ఆదిపూడి గాయత్రీ ప్రసాద్, రఘురాం, డా.పేర్ల తుని, నారా చాణక్య, శ్రీవల్లి, రాజ్యలక్ష్మి, సీతాపద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే వాడండి: బీజేపీ

ముషీరాబాద్, ఆగస్టు 31, (ఆంధ్రజ్యోతి): దేశ సంపదను పెంపొందించేందుకు స్వదేశీ వస్తువులనే ప్రతి పౌరుడు వినియోగించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బిజ్జి కనకేష్ కుమార్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి భోలక్‌పూర్ కన్వీనర్ శివ పేర్కొన్నారు. ఆదివారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువుల వినియోగంపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు మణికంఠ, మురళీ, మారుతీ, శివకుమార్, శేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

'ఇచ్చిన హామీ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం'

నల్లకుంట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్ల నిబంధన ఎత్తివేస్తూ బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదంతో జీవో తీసుకురావడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.పీ.మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నల్లకుంట డివిజన్‌లోని రత్నానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో బీసీలకు న్యాయంచేస్తూ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ప్రజాప్రభుత్వం తీర్మానం చేసిందన్నారు. ఈ తీర్మానం బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో కొత్త అవకాశాలకు నాంది పలుకుతుందన్నారు.

భారతదేశ పురోగతిని ఏ శక్తీ అపలేదు


నల్లకుంట బీజేపీ కార్యాలయంలో జరిగిన ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వనం రమేష్ తదితరులు

రాంనగర్/నల్లకుంట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థిక రంగంలో పురోగతిని ఏ శక్తీ అపలేదని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా గుండగోని భరత్‌గౌడ్‌తో కలిసి డా.కె.లక్ష్మణ్ మాట్లాడారు. భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రధాని మోదీ చేస్తున్న ప్రయత్నానికి అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- నల్లకుంట బీజేపీ డివిజన్ కార్యాలయంలో ఆదివారం మన్‌కీబాత్ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ వనం రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని టీవీలో బీజేపీనేతలు వెంకటేష్‌గౌడ్, శ్రవణ్‌యాదవ్, చంద్రశేఖర్, గణేష్, రోహిత్, శాస్త్రి తదితరులు వీక్షించారు.